జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 7-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 121 పేజీలు: 8 వెల: రూ.7

# ఏకదంతుని.. పూజకు వేళాయే



*** నేడు వినాయక చవితి * కిటకిటలాడిన మార్కెట్లు * ఆకాశన్నంటిన పూలు, పండ్ల ధరలు * ముస్తాబైన మండపాలు**

**శ్రీకాకుళం, సెప్టెంబరు 6 (వార్త):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు సిక్కోలు ముస్తాబైంది. చిన్నా పెద్దా తేడా లేకుండా పోటాపోటీగా మండపాలను ఏర్పాటు చేశారు. ఊరూవాడా సందడి నెలకొంది. శనివారం వినాయక చవితి సందర్భంగా పూజాసామగ్రి కొనుగోలు చేసేందుకు ప్రజలు తరలిరావడంతో మార్కెట్లు కిటకిటలాడాయి. శ్రీకాకుళం, నరసన్నపేట, టెక్కలి, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం, ఆమదాలవలస, పాతపట్నం, తదితర ప్రాంతాలన్నీ శుక్రవారం సాయంత్రం రద్దీగా మారాయి. ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ జామ్ అయింది. పండ్లు, పూల ధరకు డిమాండ్ పెరిగింది. ఆపిల్, దానిమ్మ, ద్రాక్ష పండ్లు కిలో రూ. 100 నుంచి రూ.200 వరకూ ధర పలికింది. చామంతి, గులాబీ, బంతి పూల ధరలు ఆకాశాన్ని అంటాయి. వినాయక ప్రతిమలకు గిరాకీ ఏర్పడింది. గతంలో కన్నా ఈసారి ప్రతిమల ధరలు డబుల్ అయ్యాయి. ఈసారి మట్టి గణనాథుని ప్రతిమలను టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉచితంగా పంపిణీ చేశారు. శనివారం నుంచి తొమ్మిది రోజులు పాటు జిల్లాలో సందడి నెలకొననుంది.





## విజయవాడ వరద బాధితులకు..
# నిత్యావసర సరుకులు
### ఉద్యానశాఖని అభినందించిన జిల్లా కలెక్టర్

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 6(వార్త):** విజయవాడ వరద బాధితుల సహాయార్థం జిల్లా ఉద్యానశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, రైతులు, రైతు సంఘాలు ఒక లక్షా 50వేలు విలువల నిత్యావసరుకులను నాలుగు వాహనాల్లో పంపించారు. ఆ వాహనాలను కలెక్టర్ జెండా ఊపి తరలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల కోసం ఉద్యానవన శాఖ స్పందించిన తీరు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి రత్నాల వరప్రసాద్, శ్రీకాకుళం ఉద్యాన సాంకేతిక అధికారి కె. శ్రీరామమూర్తి, రణస్థలం ఉద్యాన అధికారి ఎం.అనూష, ఆమదాలవలస ఉద్యాన అధికారి బి.అయింతి కుమారి, నాబార్డు డి.డి.యమ్ రామక్రిష్ణ, ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

### వరద బాధితులకు మెప్మా సాయం

**పలాస:** పలాస కాశీబుగ్గ మెప్మా ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితు లకు సహాయార్థం ఒక లక్ష 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని సీఎం రిలీఫ్ ఫండ్‌కు పంపించాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు ఎం. మోహన్ రావు, బాలరాజు, డీఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# మట్టి గణపతిని పూజిద్దాం



*** పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత * కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు * ఎమ్మెల్యే గొండు శంకర్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ**

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 6 (వార్త):** ప్రతి ఒక్కరూ మట్టి గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ శ్రీకాకుళంలో ఏడు రోడ్ల కూడలి, మిల్లు జంక్షన్, పాత బస్టాండ్, తదితర ప్రాంతాల్లో 30వేల మట్టి గణపతి విగ్రహాలు, వినాయక వ్రతకల్పం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలను పూజించాలన్నారు. మట్టి గణపతితో వినాయక చవితి విశిష్టతను పెంచేలా మనమందరం సమష్టిగా కృషి చేయాలని కోరారు. సహజ రంగులతో తయారు చేసిన మట్టి వినాయకుని విగ్రహాలను పూజించాలన్నారు. కృత్రిమగా లభించే ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాల వలన పర్యావరణానికి హానికరమని, హానికర రసాయనాలతో తయారు చేసిన గణపతిని గంగలో నిమజ్జనం చేయడం వల్ల జలవనరులు కాలుష్యానికి గురికావడం జరుగుతుందని తెలిపారు. వీటి వలన జల వనరుల నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష, జంతు జీవనంపై ప్రభావం కలుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత అని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాల వలన నీరు కాలుష్యం అవుతుందని, ఆ నీటిని మనం వినియోగించడం ద్వారా ఊపిరితిత్తులతో పాటు చర్మ, రక్త, కంటి సంబంధిత వ్యాధులు ఇతర సమస్యలు వస్తాయన్నారు. జంతువులు, పక్షులు, జలచరాలు ఆ నీటిని తాగి మృత్యువాత పడే అవకాశం ఉందని చెప్పారు. శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ విగ్రహాల తయారీకి సహజ సిద్ధమైన రంగులను, ప్రకృతితో తయారయ్యే పత్తి, నారా వంటి పదార్థాలను వినియోగించుకోవాలని, దీనివల్ల పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. రానున్న భావితరాలకు మంచి వాతావరణం అందజేయగలమన్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలు తయారు చేసి పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



## శ్రీకాకుళం

# మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

**మందస, సెప్టెంబరు 6 (వార్త):** మైనర్లు వాహనాలు నడపవద్దని, నడిపితే చర్యలు తీసుకుంటామని మందస ఎస్ఐ ఎస్.కె. ఖాదర్ బాషా హెచ్చరించారు. మందస మండలంలోని హరిపురంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపడం నేరమన్నారు. చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, వారికి వాహనాలు ఇవ్వవద్దని హితవు పలికారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, దీంతో ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడవద్దని హెచ్చరించారు. అటువంటి వారిపై పలు సెక్షన్ల కేసులు నమోదు అవుతాయన్నారు. పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఆయనతో పాటు సిబ్బంది కూడా పాల్గొన్నారు.



## దళితులకు వాసు చేసిన సేవలు చిరస్మరణీయం

**మందస, సెప్టెంబరు 6 (వార్త):** దళిత సామాజిక వర్గాల వేగుచుక్క తెంబ వాసుదేవరావు అని పలువురు వక్తలు అన్నారు. మందస పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో జరిగిన వాసుదేవరావు వర్ధంతి సభ జరిగింది. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దళిత సమాజానికి ఆయన విశేష సేవలు అందించారన్నారు. వాసుదేవరావు కృషి, పట్టుదల, వృత్తి నిబద్ధత కలిగిన అధికారి అన్నారు. నేటి దళిత సమాజానికి, యువతకు ఆయన ఆదర్శమన్నారు. మందసలో పెద్ద సంఘం భవనాన్ని నిర్మించడంలో డాక్టర్ మిస్క ఆనందరావు, తెంబ వాసుదేవరావు ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఎంతో క్లిష్టమైన సమస్యలు కూడా తన వాక్చాతుర్యంతో పరిష్కరించేవారని, వాసుదేవరావు లేనిలోటు కనిపిస్తోందన్నారు. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బడియా కామరాజు, కొర్లాం మాజీ సర్పంచ్ పట్టాభిరామారావు, తలగాన హేమారావు, నగిరి తారకేశ్వరరావు, తెంబ శ్రీనివాసరావు, ఇప్పిలి చంద్రశేఖర్, యానాది వాసుదేవు, నగిరి విజయ్, జద్యాడ శాంతారావు, మట్ట ధనరాజు, జన్ని దుర్యోధన, చీమలు కోటి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 'సంత పాట' రిలీజ్

**సారవకోట, సెప్టెంబరు 6 (వార్త):** వడ్డినవలస గ్రామానికి చెందిన ఇప్పిలి రామ్మోహనరావు నిర్మాతగా వ్యవహరించిన సంత పాట అనే జానపద పాటను రిలీజ్ చేశారు. శ్రీకాకుళం జిల్లా ఆచార, సంప్రదాయం, వ్యవహార శైలిని తెలియజేస్తూ సారవకోట మండలంలోని వడ్డినవలస పరిసర ప్రాంతాలలో ఈ పాటను షూట్ చేశారు. ఈ పాట త్వరలో యూట్యూబ్‌లో అప్లోడ్ చేయనున్నారు.

## పీకేఎస్ మహాసభ జయప్రదం చేయాలి

**పలాస, సెప్టెంబర్ 6(నేడు న్యూస్):** ప్రగతిశీల కార్మిక సమాఖ్య శ్రీకాకుళం జిల్లా రెండవ మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి కోరారు. కాశీబుగ్గలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి రాష్ట్రంలో సంఘటిత రంగంలోనూ అసంఘటిత రంగంలోనూ కార్మికుల సమస్యలపై నిరంతరం పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందన్నారు. గత పది సంవత్సరాల నుండి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గానికి ఎప్పుడూ లేనంత కష్టాలు మొదలయ్యాయని ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని బడాబడా పెట్టుబడిదారులకు విదేశీ పెట్టుబడిదారులకు కారుచౌకగా అమ్మి వేస్తూ చిన్న వ్యాపారులను అటు శ్రామిక వర్గాన్ని కోలుకోలేని దెబ్బతీస్తున్నాడన్నారు. జిల్లా అధ్యక్షుడు డి.నారాయణమూర్తి మాట్లాడుతూ ఈ జిల్లాలో సంఘం ఏర్పాటు చేసినప్పటి నుంచి భవన నిర్మాణ కార్మికుల సమస్యల మీద, ఆటో కార్మికుల సమస్యల మీద, కిడ్నీ బాధితుల సమస్యల మీద పోరాటాలు చేశామన్నారు. ప్రతి సందర్భంలోనూ ప్రభుత్వం నిర్బంధం విధించిన లెక్కచేయకుండా పనిచేశామన్నారు. ఆదివారం బొడ్డపాడు అమరవీరుల స్మారక మందిరంలో జరిగే ప్రకృతి శీల కార్మిక సమాఖ్య రెండవ జిల్లా మహాసభను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు రైతులు కూలీలు మహిళలు మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## పథకాలను సద్వినియోగం చేసుకోండి

**మెళియాపుట్టి, సెప్టెంబర్ 6 (వార్త):** ప్రతి మారుమూల గిరిజన పల్లెల్లో సైతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఎంపీడీవో చంద్రకుమారి అన్నారు. పీఎం జన్మాన్ కార్యక్రమానికి సంబంధించి వెంకటాపురం పంచాయతీ బందపల్లిలో శుక్రవారం గ్రామసభ నిర్వహించి, పీఎం జన్ ధన్, పిఎం కిషాన్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల నుంచి వస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతకుముందు చాపరా, జొడూరు, సిడి పాలెం, బగడ, భరణికోట, టకోయి గాతలవలసల తదితర గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులు పరిశీలించారు. కార్యక్రమాలలో ఎంపీడీవో తోపాటు ఏవో తిరుపతి పట్నాయక్ కార్యదర్శి అప్పారావు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీముఖలింగేశ్వరుడిని దర్శించుకున్న విజిలెన్స్ ఎస్పీ

**జలుమూరు, సెప్టెంబరు6 (వార్త):** శ్రీముఖలింగంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామిని విజిలెన్స్ ఎస్పీ ప్రసాద్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో ప్రభాకరరావు, అర్చకులు, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నేత్ర పరీక్షలు

**నరసన్నపేట, సెప్టెంబరు 6 (వార్త):** దూకులపాడు పంచాయతీలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించామని మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేత్ర శస్త్ర సహాయ నిపుణులు బాల గంగాధర్ రాజు తెలిపారు. శుక్రవారం 78 మందికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్లు అసిరినాయుడు పాల్గొన్నారు.

## 'భూ ధరల నియంత్రణకు వివరాలు సేకరించండి'

**నరసన్నపేట, సెప్టెంబరు 6 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిరాయతీ, ప్రభుత్వ భూముల ధరలను స్థిరీకరణ చేసేందుకు వివరాలు సేకరించాలని తహశీల్దార్ టి.సత్యనారాయణ ఆదేశించారు. శుక్రవారం నరసన్నపేట తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్లు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

# మట్టి గణనాథుల ప్రతిమల పంపిణీ

**పాతపట్నం, సెప్టెంబర్ 6 (వార్త):** జనసేన నాయకురాలు కొరికాన భవాని ఆధ్వర్యంలో పాతపట్నం మెయిన్ రోడ్డులో శుక్రవారం వినాయకుని మట్టి విగ్రహాలను ఆపార్టీ సభ్యులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నక్క క్రాంతి, నవీన్, శ్రీను, రాంబాబు, అవినాష్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



### మట్టి ప్రతిమలను పూజిద్దాం

**ఎల్ఎన్‌పేట, సెప్టెంబరు6 (వార్త):** పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పాతపట్నం నియోజవర్గ సీనియర్ బిజెపి నాయకులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఎల్ఎన్ పేటలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు వాన వెంకటరమణ, గండివలస సోమేశ్వరరావు, పడాల షణ్ముఖరావు పాల్గొన్నారు.





### మట్టి వినాయకుల పంపిణీ

**పోలాకి, సెప్టెంబరు 6 (వార్త):** ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం పోలాకి మండలం కత్తిరివాని పేట క్యాంపు కార్యాలయంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.

### తైక్వాండో శ్రీను సైన్యం ఆధ్వర్యంలో..

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబరు 6 (వార్త):** తైక్వాండో శ్రీను సైన్యం ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో మట్టి విగ్రహాలను శుక్రవారం పంపిణీ చేసారు. శ్రీకాకుళం నగరంలోని ఏడు రోడ్ల జంక్షన్ వద్ద విగ్రహాలతో పాటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తైక్వాండో శ్రీను సైన్యం అధ్యక్షుడు తైక్వాండో నవీన్, కార్యదర్శి గౌతమ్, కోశాధికారి శీర రాజుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.





ఈ కార్యక్రమంలో వైశ్యరాజు మోహన్, తురకల సురేష్, జోగిపాటి వంశీ, దనాల రమణ, బషీరుద్దీన్, అబ్బాస్, బన్నీ, అరసవల్లి మణి, బాలాజీ పాల్గొన్నారు. అలాగే ఆశాదీపికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయక విగ్రహాలను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన వేణుగోపాల్, ఆశాదీపికా ఫౌండేషన్ చైర్‌పర్సన్ నల్లి ఆశాదీపికలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ నల్లి రవికుమార్, ప్రతినిధులు భాస్కర్, పద్మావతి, శారద, మల్లేసు, శాంతి, రాజు పాల్గొన్నారు.



### పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రతిమల పంపిణీ

**బూర్జ, సెప్టెంబరు6(వార్త):** భారతీయ జనతా పార్టీ బూర్జ మండల అధ్యక్షుడు పిల్లా జగన్ శుక్రవారం తొమ్మిది వందల మట్టి గణేష్ ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ నాయకులు గడిదేశి అప్పలనాయుడు, గంగరాజు, కొరగింజి సీతంనాయుడు, పైల అసిరినాయుడు, పొట్నూరు ధర్మారావు, మేడి ప్రసాదు, గూడాల రాజశేఖర్, ఇలిపిల్లి నరసింహమూర్తి పాల్గొన్నారు.

## కాలుష్యరహిత మట్టి వినాయకులను పూజించండి

**పాతపట్నం, సెప్టెంబర్ 6 (వార్త):** పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద వినాయక చవితి సందర్భంగా శుక్రవారం మట్టి వినాయక ప్రతిమలను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఉచితంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోవిందరావు మాట్లాడుతూ కాలుష్య రహితంగా ఉండేందుకు మట్టి వినాయక ప్రతిమలు మాత్రమే వాడాలని ప్రజలందరినీ కోరారు. కార్యక్రమంలో పాతపట్నం మండల టీడీపీ అధ్యక్షుడు పైల బాబ్జి, పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, సర్పంచ్ ప్రతినిధి సిర్ల జోగారావు, నాయకులు సిర్ల ప్రభాకర్, అక్కంద్ర సన్యాసి, బుల్లిబాబు, ఆనందరావు, బబ్బురు స్వామి, నారాయణ, సంతోష్, టిడిపి శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.



### రసాయన విగ్రహాలతో జీవరాశులకు ముప్పు



విగ్రహాల తయారీలో వాడే ప్లాస్టర్ ఆఫ్ పారిష్ రసాయనాలతో జీవరాశులకు ముప్పు వాటిల్లుతుందని బూర్జ వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు పేర్కొన్నారు. శనివారం వినాయక చవితి ఉత్సవాలలో అందరూ మట్టి వినాయకుని విగ్రహాలతో పూజలు నిర్వహించాలన్నారు. శుక్రవారం ఓ.వి.పేట గ్రామంలో మట్టి విగ్రహాలను ఆయన ప్రజలకు పంపిణీ చేశారు.

**ఆమదాలవలస, సెప్టెంబరు6 (వార్త):** జనసేన పార్టీ నాయకులు, సిక్కోలు సైనిక్స్ సేవా సంస్థ వ్యవస్థాపకులు కోరుకొండ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గణపతి మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, నియోజక వర్గం ఇన్చార్జ్ పేడాడ రామ్మోహనరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

### మందసలో...

**మందస, సెప్టెంబరు6 (వార్త):** మందస పట్టణంలో మట్టి వినాయక విగ్రహాలను తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు. గ్లోసంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, అధికార ప్రతినిధి దేవాసిస్ పండా, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి ముంజేటి చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు గార కృష్ణారావు, రిటైర్డ్ ఎంఈఓ గువ్వాడ లక్ష్మీనారాయణ, సురేష్ కుమార్ రథో, కొర్నాన నాగేశ్వరరావు, బర్ల కృష్ణారావు, మెట్ట మహేశ్, బూరగాపు శంకరరావు, మామిడి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీరామానందస్వామి పుట్టిన రోజు కావడంతో బస్టాండ్లో భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు పొందర దిదిష్టిపాత్ర ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల కిట్లను పంపిణీ చేశారు. శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్టు(విజయనగరం), మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లారెడ్డి భాస్కరరావు సొండిపూడి మట్టి గణేశ్ విగ్రహాలు నూలుతో చేసిన బ్యాగులు, ఇతర సామాగ్రి అందజేశారు.







జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

## కంబకాయ రహదారిలో గుంతలు పూడ్చివేత



**నరసన్నపేట, సెప్టెంబరు 6 (వార్త):** కంబకాయ గ్రామానికి వెళ్లే రహదారిలో ఇటీవల కురిసిన వర్షాలకు రహదారిపైకి మురుగునీరు చేరుకుంది. దీనిపై స్థానిక గ్రామస్తులు పంచాయతీ ఈవో ద్రాక్షాయిని దృష్టికి తీసుకుని వెళ్లారు. దీనికి ఆమె స్పందించి రహదారిలో మట్టి వేయించి కప్పించి వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రహదారిలో మురుగు కాలువలు ఏర్పాటు చేసినప్పటికీ స్థానిక దుకాణదారులు ఆక్రమణ చేసుకోవడం వల్ల ఈ దుస్థితి వచ్చిందన్నారు.

# పర్యావరణహితంగా గణనాథుని పూజిద్దాం

* బీజేపీ నేత సిరిపురం
* మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ




**హిరమండలం, సెప్టెంబరు 6 (వార్త):** పర్యావరణహితంగా గణనాథునికి పూజించాలని బీజేపీ పాతపట్నం నియోజకవర్గ నాయకులు, పారిశ్రామిక వేత్త సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపి పార్టీ ఆధ్వర్యంలో మండల బీజేపి అధ్యక్షుడు బోయన ధర్మారావు ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకురావాలన్నారు. మానవ తప్పిదాలతోనే ప్రకృతి వైపరిత్యాలు ఏర్పడుతున్నాయని, జీవరాసుల మనుగడ ప్రమాదకరంగా, ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. ఇలాంటి సమయంలో పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు డి.నీలమోహనరావు, ఆర్.ఢిల్లేశ్వరరావు, పారశెల్లి తిరుపతిరావు, బి.చిరంజీవి, ఎ.ఉమామహేశ్వరరావు, ఐ.నారాయణరావు, ఎన్.బుద్ధిమంతుడు, పి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**జనసేన పార్టీ ఆధ్వర్యంలో....**

జనసేన పార్టీ ఆధ్వర్యంలో పాతపట్నం నియోజకవర్గ నాయకులు కొరికాన భవాని ఆధ్వర్యంలో వినాయక మట్టి ప్రతిమలను జనసేన మండల పార్టీ ఉపాధ్యక్షుడు బూర్లె సాయివికాస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బి.వినోద్, వి.యోగీశ్వరరావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

## 66 మందికి నేత్ర పరీక్షలు

**హిరమండలం, సెప్టెంబరు6 (వార్త):** నేత్ర వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆప్తాలమిక్ అధికారి ఇప్పిలి జానకి రామయ్య అన్నారు. శుక్రవారం మండలంలో చొర్లంగి పిహెచ్‌సి పరిధి కొమనాపల్లి ఎంపియుపి పాఠశాలలో 66 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. దృష్టిలోపం పిల్లలను నలుగుర్ని గుర్తించి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా కళ్లద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి పౌష్టికాహారాన్ని ప్రతీ ఒక్కరూ పొందాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.ప్రకాశ్, ఉపాధ్యాయ సిబ్బంది డి.మోహనరావు, బి.సింహాద్రమ్మ, ఆశ కార్యకర్త రాములమ్మ తదితరులు ఉన్నారు.



## పరిసరాల పరిశుభ్రతే ప్రభుత్వ ధ్యేయం



**హిరమండలం, సెప్టెంబరు 6 (వార్త):** పరిసరాల పరిశుభ్రతే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీడీఓ బి.శైలజ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం హిరమండలం మేజర్‌పంచాయతీ పరిధిలో ఫ్రైడే... డ్రైడే కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ మేరకు ఆమె పరిశీలించి రహదారికి ఇరువైపుల ఉన్న వ్యాపారస్తులతో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఆమె సూచించారు. పరిసరాలు బాగున్నట్లయితే ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందన్నారు. ఈమెతో పాటు పంచాయతీ ఈవో వి.శ్రీరామచంద్రమూర్తి, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



**జిల్లాలో చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. వినాయక విగ్రహాలను ఆయా ప్రాంతాల నుంచి కొనుగోలు చేసి తరలించారు.**

# కొత్త ధరల పట్టికలు ఏర్పాటు చేయాలి

* ఆర్డీవో భరత్ నాయక్
* సినిమా థియేటర్ల తనిఖీ

**పలాస, సెప్టెంబర్ 6(వార్త):** సినిమా థియేటర్లు వద్ద పాత ధరలు పట్టిక మాత్రమే ఉందని, కొత్త ధరల పట్టిక ఎందుకు పెట్టడం లేదని పలాస ఆర్డీవో భరత్ నాయక్ థియేటర్ యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వెంకటేశ్వర, హరి శంకర్, భాస్కరామ థియేటర్లు శుక్రవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. సినిమా థియేటర్ల వద్ద టిక్కెట్ ధరల పట్టిక బోర్డులు సక్రమంగా లేవని, థియేటర్ల ఎదుట పాత ధరల పట్టికలు ఉండడం చూసి సంబంధిత యాజమాన్యం పిలిచి ఇది సరైంది కాదని, తక్షణమే కొత్త బోర్డులు పెట్టాలని ఆదేశించారు. అనంతరం ఆయన థియేటర్లతో కల్పిస్తున్న పార్కింగ్, తినుబండారాల సాల్ట్, మరుగుదొడ్లు థియేటర్లలో సీట్లు, విద్యుత్ సరఫరా, అగ్ని మాపక నిబంధనలు పరిశీలించారు. కొన్ని థియేటర్లలో మరుగుదొడ్లు అధ్వాన్నంగా ఉండడంతో పాటు ప్రేక్షకులకు సరిపడిన విధంగా లేకపోవడాన్ని గుర్తించారు. పార్కింగ్‌కు కేటాయించిన స్థలాల్లో షెడ్లు లేని విషయాన్ని గుర్తించి యాజమాన్యంకు తగు ఆదేశాలు ఇచ్చారు. థియేటర్లలో ఉన్న సౌకర్యాలు పై జిల్లా జాయింట్ కలెక్టర్ నివేదిస్తామని ఆర్డీఓ తెలిపారు. ఆయన వెంట తహశీల్దార్ బి.సత్యం, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.



## శ్రీముఖలింగంలో పారిశుద్ధ్య పనులు

**జలుమూరు, సెప్టెంబరు 6 (వార్త):** శ్రీముఖలింగం గ్రామంలో పంచాయతీ సర్పంచ్ సతీశ్ ఆధ్వర్యంలో శుక్రవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో పారిశుద్ధ్యం లోపించకుండా ఉండేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని నగిరికటకం పంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు క్లోరినేషన్ కార్యక్రమాలను నిర్వహించామని వైద్యాధికారిణి ప్రసన్న లక్ష్మి తెలిపారు.

**నరసన్నపేట:** మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పరిశుభ్రతపై పలు గ్రామాలలో పర్యటించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మాకివలస, గోపాలపెంట తదితర గ్రామాలలో స్థానికులకు అవగాహన కల్పించారు. నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే వ్యర్థాలను సాధ్యమైనంత వరకు నిర్దేశించిన స్థలాల్లో మాత్రమే వేసుకోవాలని పేర్కొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఆర్థికసాయం

**పాతపట్నం, సెప్టెంబర్ 6(వార్త):** పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని శివశంకర్ కాలనీకి చెందిన బుగత పోలమ్మ అనారోగ్యం, పేదరికం కారణంగా తన కుమారుడు జోసెఫ్ కు ఫీజు కట్టి చదివించే స్థోమత లేదు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శుక్రవారం పాతపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 12 వేలు ఆర్థికసాయాన్ని ఆ కుటుంబానికి అందించారు.





## భారత రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి

**పలాస, సెప్టెంబర్6(వార్త):** భారతదేశ పౌరులకు, పాలకులకు దిక్సూచి అయిన రాజ్యాంగం పై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జి.ఎం.ఎస్.అనిల్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నం నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన సదస్సులో రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్స్, హక్కులు, ఆదేశిక సూత్రాలు కొన్ని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన సమస్యలు తీర్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే



**హిరమండలం, సెప్టెంబరు 6(వార్త):** గిరిజన సమస్యలు పరిష్కరించేది కూటమి ప్రభుత్వానిదేనని జెడ్పీటీసి పొగిరి బుచ్చిబాబు అన్నారు. శుక్రవారం మండలంలో కొండూరు ముఠా పెద్దగూడ పంచాయతీ పరిధిలో ఎగువగూడ, పాంద్రమానుగూడ, బలద, పెద్దగూడ గిరిజన గ్రామాల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి గిరిజనుల సమస్యలను గాలి కొదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం గిరిజనుల సమస్యల పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటుందని, రహదారి సౌకర్యాలు నుంచి విద్య,వైద్యంతో పాటు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రణాలిక సిద్ధం చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దంత తేజ, సర్పంచ్ ప్రతినిధి ఎస్.శైలేష్, వార్డు సభ్యులు ఎస్.బుడ్డయ్య పాల్గొన్నారు.

## వంశధార కాలువ గట్టు ఆక్రమణ

**నరసన్నపేట, సెప్టెంబరు 6 (వార్త):** బొరిగివలస గ్రామం వద్ద ఉన్న వంశధార కాలువ గట్టు ఆక్రమణలకు గురవుతుందని స్థానిక జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. కాలువ గట్టు రోజురోజుకు ఆక్రమణలకు గురి అవుతున్నా సంబంధిత అధికారులు కన్నెత్తి చూడడం లేదని వారు విమర్శించారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## వ్యాపార సముదాయాల పరిసరాలు తనిఖీ

**నరసన్నపేట, సెప్టెంబరు 6 (వార్త):** నరసన్నపేటలో పలు వ్యాపార సముదాయాల వద్ద పరిసరాలను స్థానిక అధికారులు శుక్రవారం పరిశీలించారు. కాలేజీ రోడ్డులో కూరగాయల దుకాణాల వారు కూరగాయల వ్యర్థాలను రోడ్డు మీదకు విసిరేయడంతో ఆవుల సంచారం ఎక్కువై ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని, షాపుల ముందు చెత్త డ్రమ్ములను ఏర్పాటుచేసుకోవాలని ప్రత్యేక అధికారి కవిత, ఈవో ద్రాక్షాయని సూచించారు.

## పరిమితికి మించి ప్రయాణికులను తరలించొద్దు



**నరసన్నపేట, సెప్టెంబరు6 (వార్త):** నరసన్నపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం సీఐ శ్రీనివాసరావు ఆటో డ్రైవర్లతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవరు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు.

## నరసన్నపేటలో నర్సులు నిరసన



**నరసన్నపేట, సెప్టెంబరు 6 (వార్త):** నరసన్నపేట పట్టణంలోని సామాజిక ఆసుపత్రి వద్ద శుక్రవారం నర్సులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంట్రాక్ట్ నర్సులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. జీవో నెంబర్5ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల తమను ఆదుకోవాలని కోరారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఎస్ఐ ఖాదర్ బాషాను కలిసిన టీడీపీ నాయకులు

**మందస, సెప్టెంబరు 5 (వార్త):** మందస సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.కె.ఖాదర్ బాషాను తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించాక ఆయనను కలిసి, పుష్పగుచ్చంతో అభినందించారు. ఈసందర్భంగా పలు విషయాలను ఆయనతో చర్చించారు. మందస ప్రాంత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, సోషల్ వర్కర్ ఔగాన ఈశ్వరరావు, సీనియర్ నాయకుడు చింతాడ లక్ష్మీనారాయణ, టీడీపీ అధ్యక్షుడు అల్లుమల నారాయణరావు, బుసకల మురళీ, కోనారి సింహాద్రి, మద్ది సురేష్, తలగాన జగన్నాయకులు, మల్లారెడ్డి భాస్కరరావు, జలుమూరు కాళీదాసు పాల్గొన్నారు.




## మిశ్రో మాస్టారుకు రీజినల్ బెస్టు టీచర్స్ అవార్డు

**ఎల్ఎన్‌పేట, సెప్టెంబరు6 (వార్త):** రీజినల్ బెస్టు టీచర్స్ అవార్డుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, లయన్ ఎంకే మిశ్రో మాస్టారు ఎంపికయ్యారు. ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ వీవీ రంగనాథ్, లయన్స్ క్లబ్ నరసన్నపేట చైర్మన్ రమణ సాహు, క్లబ్ ప్రతి నిధులు శ్రీకాకుళం లయన్స్ క్లబ్ మెంటార్ నటుకుల మోహన్‌లు నరసన్నపేటలో మిశ్రో మాస్టారుకు సన్మానించి అవార్డును అందజేశారు.

## విద్యతో పాటు సేవాభావం అలవర్చుకోండి




**పలాస, సెప్టెంబర్ 6(వార్త):** విద్యార్థులు చిన్నతనం నుంచే విద్యతో పాటు సేవా భావం అలవర్చుకోవాలని బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ విశ్రాంత వైస్ ఛాన్సలర్ హనుమంతు లజపతిరాయ్ అన్నారు. పలాస మండలం రామకృష్ణ పురం సత్యసాయి విద్యా విహార్‌లో శుక్రవారం వ్యక్తిత్వవికాస ప్రేరణ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి విద్యాలయాలు క్రమ శిక్షణతో నడుస్తాయని, తాను చాలా సత్య సాయి విద్యాలయాలను సందర్శించి విద్యార్థులకు పాఠాలు బోధించానని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిభ పరీక్షలు, పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు మేధా శక్తి పెరుగు తుందన్నారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి, తాళాసు శ్రీను, జామి శ్రీను, గొర్లె నాగేశ్వరరావు, క్రిష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

**పలాస, సెప్టెంబర్ 6(వార్త):** పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయని, దీనిపై పరిశీలించి చర్యలు తీసుకోవాలని కాశీబుగ్గకు చెందిన నాయకులు.. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, ఇన్చార్జ్ కమిషనర్ అప్పలరాజుకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లు, కాలువలు కబ్జా చేస్తు మున్సిపాలిటీ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నారన్నారు. ఎల్ఎసి కార్యాలయం వెనుకభాగంలో ఐదు అంతస్థుల భవనాన్ని అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని. ఆ నిర్మాణం వల్ల చుట్టుప్రక్కల ఉన్న చిన్నపాటి గృహాలకు ప్రమాదంగా మారిందన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వైశ్యరాజు మోహన్ రాజు, గుంట. అప్పారావు, జనార్ధనరావు, ప్రసాదరావు, షణ్ముఖరావు ఉన్నారు.



## జపనీస్ భాషపై శిక్షణ

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 6(వార్త):** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నావిస్ హెచ్ఎర్ ఆధ్వర్యంలో ఏఎన్ఎమ్/జిఎన్ఎమ్/బిఎస్సి నర్సింగ్ చదివిన వారికి జపనీస్ భాష ఎన్5, ఎన్4, ఎన్3 స్థాయిలలో నేర్పించి, వారికి జపాన్ దేశంలో నర్సులుగా ఉద్యోగ అవకాశం కల్పించబడుతుందని జిల్లా నైపుణ్యాభి వృద్ధి అధికారి పి.బి.సాయి శ్రీనివాస్ తెలిపారు. శిక్షణ పొందే అభ్యర్థులు తప్పని సరిగా జపాన్ దేశంలో పనిచేయడానికి ఆసక్తి కలిగిన వారై ఉండి వయసు 20 సంవత్సరాల నుంచి 32 సంవత్సరాలు లోపు ఉన్న అభ్యర్థులు అర్హులని తెలి పారు. శిక్షణ కాలం ఆరు నెలలు పాటు ఉంటుందని, శిక్షణ నావిస్ హెచ్ఐర్ బెంగళూరులో ఉంటుందని చెప్పారు. శిక్షణ ఫీజు 3,50,000, పాక్షిక శిక్షణ రుసుం 50 వేలు ఉంటుందన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ 25వేలు చెల్లిస్తుంది మిగిలిన 25వేలు అభ్యర్థి చెల్లించాల్సి ఉందన్నారు. మిగిలిన 3లక్షలు శిక్షణ ఫీజుకు సంస్థ బ్యాంక్ ద్వారా రుణ సదుపాయం కల్పిస్తుందని చెప్పారు. ఈ ఫీజు మూడు విడతలుగా అభ్యర్థి చెల్లించాల్సి ఉంటుందని, శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జపాన్ దేశంలో ఉద్యోగ అవకాశం కల్పించటానికి కావాల్సిన సదుపాయాలు ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నావిస్ హెచ్ఎర్ పర్యవేక్షిస్తుందన్నారు.

# ఆసుపత్రి నిర్వహణ.. ఇంత అధ్వాన్నమా?

### * వారంలో మళ్లీ వస్తా * ఎమ్మెల్యే గౌతు శిరీష

**పలాస, సెప్టెంబర్ 6(వార్త):** పలాస ప్రభుత్వాసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉందని, వారం రోజుల్లో మెరుగుపడకపోతే సంబంధిత కాంట్రాక్టర్‌ను తొలగిస్తామని ఎమ్మెల్యే గౌతు శిరీష హెచ్చరించారు. పలాస ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం మధ్యాహ్నం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రి ప్రాంగణం అధ్వానంగా ఉండడాన్ని గమనించారు. రోగులు ఆసుపత్రిలో ఏ విధంగా ఉంటున్నారో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంబంధిత పారిశుధ్య కాంట్రాక్టర్‌తో ఫోన్లో మాట్లాడారు. రూ. లక్షల నిధులు ప్రభుత్వం ఇస్తుందని, కనీసం పారిశుధ్య సమస్యలు పరిష్కరించకపోతే ఎలా అని ప్రశ్నించారు. వార్డులో శుభ్రత లేదని, మరుగుదొడ్ల పరిస్థితి దయ నీయంగా ఉందని, ఆసుపత్రి ఆవరణ అంతా చెత్తతో నిండిపోయిందని మండిపడ్డారు. రెండు రోజుల్లో ఈ సమస్య పరిష్కరిస్తామని సంబంధిత కాంట్రాక్టర్ వివరణ ఇచ్చారు. వారం రోజుల్లో మళ్లీ తాను ఆసుపత్రిని సందర్శిస్తానని, పారిశుధ్య సమస్యలు మెరుగుపడకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

### రోగులకు సొంత క్లినిక్లకు తరలిస్తున్నారా

ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగులను సొంత క్లినిక్లకు తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, మరోసారి ఆరోపణలు వస్తే చర్యలు తప్పవని వైద్యాధికారులపై ఎమ్మెల్యే మండిపడ్డారు. దీనిపై వైద్యులు టి.పాపినాయుడు, చిన్నంనాయుడు, రఘురామ్, సుశీల, అశ్విని మాట్లాడుతూ ఇక్కడకు వస్తున్న రోగులకు ఆసుపత్రిలోనే వైద్యం అందిస్తున్నామని, సంబంధిత రికార్డులను చూపించారు. ఆమె వెంట టీడీపీ నాయకులు ఎం.నరేంద్ర(చిన్ని), లొడగల కామేశ్వరావుయాదవ్, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, అంబటి కృష్ణమూర్తి, టిడిపి నాయకులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో కాశీబుగ్గ విద్యార్థి మృతి

**పలాస, సెప్టెంబర్ 6(వార్త):** రాజమండ్రి దివాన్ చెరువు జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కాశీబుగ్గకు చెందిన రెండో ఏడాది బీటెక్ చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థి రోణంకి ప్రవీణ్ కుమార్ (20) తో పాటు అతని స్నేహితుడు చింత కార్తీక్ (19) అక్కడికక్కడే మృతి చెందారు. కాశీబుగ్గలో నివాసం ఉంటున్న తల్లిదండ్రులు రోణంకి త్రోహిదాస్, సరస్వతిల ఇంటికి ప్రవీణ్ కుమార్ అక్క చరిస్మా ఏడాది కుమార్తె జన్మదిన వేడుకలను చేసుకునేందుకు హైదరాబాదు నుంచి కాశీబుగ్గ వచ్చారు. ఈ వేడుకలను ప్రవీణ్ కుమార్ హాజరు కాలేకపోయారు. అక్క తన కుమార్తెతో పాటు తిరిగి హైదరాబాద్ వెళ్లేందుకు పలాసలో ట్రైన్ ఎక్కి వెళుతుండగా రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో అక్కను కలిసేందుకు స్నేహితుడు చింత కార్తీక్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వెనుక నుండి లారీ ఢీకొంది. దీంతో వీరిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనపై రాజమండ్రి పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రవీణ్ కుమార్ మృతి చెందడంతో స్వగ్రామం కాశీబుగ్గలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## గెస్టు అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**శ్రీకాకుళం, సెప్టెంబర్6(వార్త):** శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)లో ఎం.ఎస్సీ. ఆర్గానిక్ కెమిస్ట్రీ కోర్సులో మూడు గెస్టు అధ్యాపక పోస్టులకు సంబంధించి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు తెలిపారు. ఎం.ఎస్సీ. కెమిస్ట్రీలో కనీసం 55 శాతం మార్కులు కలిగి ఉండి నెట్/సెట్/ పిహెచ్.డి. అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అర్హతలు కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 10వ తేదిన ఉదయం 10 గంటలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో కళాశాలలో గల కెమిస్ట్రీ విభాగంలో హాజరు కావాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 6(వార్త):** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తన పర్యటనలో భాగంగా ప్రతి శుక్ర వారం నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమం అమ లును శ్రీకాకుళం నగరంలోని కెల్ల వీధిలో పరి శీలించారు. కెల్ల వీధిలో నివాసం ఉన్న వారికి ప్రతీ రోజు మునిసిపల్ సిబ్బంది విధులకు హాజరు అవుతు న్నారా అని ఆరా తీశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసర ప్రాంతాలల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, అక్కడ ప్రజలకు డ్రై డే ఫ్రై డే పాటించాలని సూచించారు. కీటకజనిత వ్యాధుల నుండి జాగ్రత్త గా ఉండాలని, దోమల లార్వా పెరగకుండా, నీటి కుంటలు లేకుండా చూసుకోవాలని, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాదుల నుండి జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. సుధీర్, బి. గణేష్ కుమార్, సచివాలయ, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మట్టి విగ్రహాల పంపిణీ

**మెళియాపుట్టి, సెప్టెంబరు6 (వార్త):** జనసేన పార్టీ పాతపట్నం నియోజకవర్గం నాయ కురాలు కొరికాన భవాని ఆధ్వర్యం లో మెళియాపుట్టి మెయిన్ రోడ్‌లో 1000 మట్టి వినాయక విగ్రహాలను శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల నాయకుడు బాల రాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సలాన రాఘవరావు, నక్క వెంకటరావు, జనసేన నాయకులు సవలాపురం చంటి, చింతల ప్రశాంత్, సన్నో రథో, పిట్ట హరికృష్ణ, ఈశ్వర్ రెడ్డి, శోభనబాబు, పోలాకి మురళీ కృష్ణ, గంప శ్యామ్ పాల్గొన్నారు.





### పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**రణస్థలం, సెప్టెంబరు 6 (వార్త):** జేఆర్ పురంలో టీడీపీ నేత లంక ప్రభాకరరావు ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు శుక్రవారం పాల్గొన్నారు. స్థానికులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత న్నారు. పర్యావరణ హితమైన మట్టి బొమ్మలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413